# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 9 | మే | 2025 | పేజీలు: 3


## 8 తులాల బంగారం చోరీ



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 8 కామారెడ్డి బస్టాండులో మహిళ నుంచి 8 తులాల బంగారం చోరి జరిగింది. పోలీసులు వివరాల మేరకు.. హైదరాబాద్ నుంచి వచ్చిన మహిళ తన సొంతూరు వెళ్లేందుకు కామారెడ్డి బస్టాండులో బస్సు దిగింది. సిరికొండ మండలం మైలారం వెళ్లేందుకు భీమ్గల్ బస్సు ఎక్కిన అనంతరం చూసుకుంటే పర్సు కనిపించలేదు. ఆ పర్సులో 8 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం

# దరఖాస్తులను పరిశీలించాలి




### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను పరిశీలన చేసి లక్ష్యానికి అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం అంశాలపై సంబంధిత ఎంపీడీఓ, ఏపిఒ, సిడిపిఒ, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద 44,655 దరఖాస్తులు రావడం జరిగాయని, ఆయా దరఖాస్తులను పరిశీలించి, అర్హత మేరకు 50 వేల రుణం కంటే ఎక్కువ ఉన్న రుణ దరఖాస్తులను సంబంధిత బ్యాంకు లకు రేపటిలోగా జాబితాలను పరిశీలనకు పంపించాలని తెలిపారు. అట్టి జాబితాలను బ్యాంకు అధికారులు పరిశీలించి ఈ నెల 14 లోగా పూర్తిచేయడం జరుగుతుందని, ఈ నెల 20 లోగా మండల కమిటీలు అట్టి దరఖాస్తులను, జాబితాలను పరిశీలన చేసి జిల్లా కమిటీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి జాబితాలను జిల్లా కమిటీ పరిశీలించి 30 లోగా జిల్లా మంత్రికి జాబితాలను మంజూరు నిమిత్తం సిఫారసు చేయడం జరుగుతుందన్నారు. జూన్ 2 నాటికి అట్టి ఎంపిక చేసిన జిల్లా లక్ష్యానికి అనుగుణంగా 13,450 మంది లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు పై సమీక్షిస్తూ, జిల్లాలో అర్హత కలిగిన మంజూరు చేసిన వారికి ఇండ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ చేయడం జరిగినప్పటికీ కేవలం 25 శాతం మాత్రమే నిర్మాణాలు జరుగుతున్నాయని, నిర్మాణాలు ప్రారంభం కాని చోట్ల పనులు ప్రారంభించే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ఎల్లారెడ్డి , జుక్కల్, కామారెడ్డి నియోజక వర్గాలలో కూడా మంజూరు చేయడం జరుగుతుందని, అట్టి మంజూరు చేసిన లబ్ది దారులు ఇండ్ల నిర్మాణాలు చేసుకునే విధంగా పర్యవేక్షించి తెలిపారు. ప్రతీ రెండు మండలాలకు ఒక హౌసింగ్ ఏఈ లను కేటాయించడం జరిగిందని, ఏ ఈ లతో సమావేశాలు నిర్వహించి నిర్మాణాలు త్వరగా జరిగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో 22 మెడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో ఫామ్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నిర్మించాలని ప్రతీ గ్రామ పంచాయతీ కి 5 చొప్పున లక్ష్యం గా నిర్ణయించే. జరిగిందని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ , అంగన్వాడీ భవన నిర్మాణాలకు, స్కూల్ మరుగుదొడ్లు నిర్మాణాలకు ప్రతిపాదించాలని తెలిపారు. లేబర్ టర్న్ ఔట్ పెంచాలని ఏపీఓ లను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, బోరు వెల్ ల వద్ద ఇందుకు గుంతలు నిర్మించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని రజిత, సీపీఒ రాజారాం, ఎంపీడీఓ లు, ఏపీఒ లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి

# గుడి నిర్మాణానికి భూమి పూజ

2

## కామారెడ్డిలో పేకాట రాయుళ్ల అరెస్ట్



కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 8 కామారెడ్డి పట్టణంలోని జయశంకర్ కాలనీ ప్రాంతంలో గురువారం కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం అందగా ఎస్ఐ శ్రీరామ్, సిబ్బంది వెళ్లి దాడి చేశారు. 6 మంది వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి పేక ముక్కలు, రూ. 6200 నగదు, నాలుగు మోటార్ సైకిళ్లను, నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకున్నారు. ఆరుగురు వ్యక్తులైన బాదల్ సింగ్, విష్ణు సింగ్, మంజిత్ సింగ్, చందన్ సింగ్, అర్జున్ సింగ్, సమ్మయ్య అనే వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# బోర్లం మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల కామారెడ్డి జిల్లాలో మెరుగైన ఫలితాలు





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి మే08.** గురువారం బోర్లం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల టీ.జీ ఎం.ఆర్.ఎస్ బోర్లం జూనియర్ కళాశాలలోని విద్యార్థులు హుర తైరీన్ 4వ ర్యాంక్ 1%ర్% బైపిసి 435/470 మార్కులు సాధించింది 1%ర్% ఎంపీసీ %+%.సాత్విక 461/470 మార్కులు సెకండ్ ఇయర్ బైపిసి రూమన పర్వీన్ 981/1000 ఎస్ఎస్సి లో కహికశ 563/600 ఎస్ఎస్సి కుసుమాంజలి 559/600 మార్కులు సాధించింది అలాగే స్టేట్ లో 7వ ర్యాంకు సాధించడంతో ఈరోజు స్వగృహంలో విద్యార్థులను అభినందించారు వ్యవసాయ సలహాదారు ప్రచారం శ్రీనివాస్ రెడ్డి మరియు ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ విద్యార్థులను ప్రిన్సిపాల్ %ూ%. ధనలక్ష్మి లను అభినందించి సన్మానించారు.



## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు

### డాక్టర్ సురేష్

**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 08)** రామారెడ్డి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భిణీ స్త్రీల కి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.బీపీ, షుగర్, థైరాయిడ్, సీబీపీ కిడ్నీ, జాండిస్ రక్త పరీక్షలు నిర్వహించారు. అని డాక్టర్ సురేష్ తెలిపారు.



## ఉపాధిహామీ కూలీలు భారత సైన్యానికి మద్దతు

**ఎల్లారెడ్డి మే- 8 ( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలు ఆగ్రామ ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడికి ప్రతి చర్యగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా భారత్ సైన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు రెండు నిమిషాల పాటు పహల్గావ్ యాత్రికుల మరణానికి నివాళిగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య లు మాట్లాడుతూ అమాయకులైన యాత్రికులపై పాకిస్తాన్ ఉగ్రముకలు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. దీనికి ప్రతిచర్యగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భారత్ జోలికొస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ

**ఎల్లారెడ్డి మే - 8( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోనీ వెల్లుట్ల గ్రామంలో ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ముదిరాజుల సంఘం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భూమి పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, దాతలు ఆలయ నిర్మాణానికి సహకరించాలని సంఘం నేతలు కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ గంట సాయిలు,దాసరి అంజయ్య,చీకుల రాములు,నర్వ శంకర్,బైండ్ల గోపాల్,నాట్కరి సాయిలు,కృష్ణ, గంగాధర్, శ్రీకాంత్, ఓట్లం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక మిస్సింగ్



**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 08)** రామారెడ్డి గ్రామానికి చెందిన బిట్ల కీర్తన తండ్రి రవి వయసు (16),ఆమె తల్లి పనికి వెళ్ళగా, కీర్తన ఇంటి వద్దనే ఉన్నది. గురువారం మధ్యాహ్నం ఒకటి గంటకి ఆమె సోదరుడు రాజ్ కుమార్ కె ఫోన్ చేసి రామారెడ్డి మీ సేవకు వెళుతున్నానని చెప్పి ఉదయం 11 గంటలకు ఇంటి నుండి వెళ్లిపోయింది. ఆమె తల్లి బిట్ల రేణుక పని నుండి తిరిగి రాగా తన కూతురు ఇంట్లో లేదు ఆమె రిలేషన్ వాళ్ళ ఇంట్లో వెతికిన మరియు చుట్టుపక్కల గ్రామాలు వెతికిన ఆమె ఆచూకీ లేదు. ఫిర్యాదురాలు తల్లి రేణుక ఫిర్యాదు మేరకు ఎస్సై నవీన్ చంద్ర ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంతకు వచ్చే ప్రజల వద్ద 10 రూపాయలు అదనంగా వసులు చేస్తున్న వైనం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గొర్ల మేకల అంగడి బజార్లో ఒక్కొక్క గొర్రె మేక పైన అదనంగా పది రూపాయలు వసూలు చేస్తున్న వైనం. కామారెడ్డి పురపాలక సంఘం వేలంపాటలో గొర్ల మేకల అంగడి బజార్లో ఒక్కొక్క గొర్రె గాని మేక గాని కొన్నవారు 40 రూపాయలు తీసుకోవాలి ,కానీ కాంట్రాక్టర్ ఒక్కొక్క గొర్రె పైన 10 పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు, సంతలోకి వచ్చే అమాయ ప్రజలను మోసం చేస్తున్నారు, పురపాలక సంఘం కామారెడ్డి వారు 40 రూపాయలు తీసుకోమన్నారని,కానీ 50 రూపాయల ప్రింట్ కూడా చూపిస్తున్నారు ,మున్సిపల్ నుండి 40 రూపాయలు తీసుకోవాలని రూల్ ఉంటే ఆ రూల్ ని పక్క పెట్టి ఒక్కొక్క గొర్రె మేక పైన పది రూపాయల చొప్పున ప్రతి గురువారం రోజు దాదాపు 15 వందల నుండి 2 వేల మేకలు గొర్లు మేకలు వస్తుంటాయి ప్రతి అంగడి రోజు 20 వేల రూపాయల లబ్ధి పొందుతున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. సంతకు వచ్చే అమాయక ప్రజల నుండి 10 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు.






## అధికార మదంతో దొంగ కేసులు పెడితే భయపడే వారు ఎవరూ లేరు

### విఠలేశ్వర స్వామి కమిటీ అధ్యక్షులు ద్రోణవల్లి సతీష్

**బీర్కూర్ (ప్రజా జ్యోతి(08** బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల్ బైరాపూర్ గ్రామంలో విఠలేశ్వర స్వామి హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది విఠలేశ్వర స్వామి కమిటీ అధ్యక్షులు ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూ విఠలేశ్వర స్వామి గుడి లెక్కింపు కార్యక్రమాన్ని ముందు రోజు గ్రామంలో చాటింపు వేయించి గ్రామ ప్రజలు అందరి సమక్షంలో ఉండి లెక్కింపు కార్యక్రమం చేయడం జరిగింది కావాలని ఒక వర్గానికి చెందినవారు ఘర్షణ వాతావరణం సృష్టించి గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు ఘర్షణ వాతావరణం సృష్టించిన వారే అధికార మత్తుతో వారి నాయకుల అండదండలతో నాతో సహా 12 మంది గ్రామ ప్రజల మీద అక్రమ కేసులు పెట్టించారు దానికి నిరసిస్తూ గ్రామం నుండి దాదాపుగా 350 మంది గ్రామ ప్రజలు బీర్కూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లడం జరిగింది అక్రమ కేసులకు భయపడేది లేదని బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు అన్ని గమనిస్తున్నారని వారికి వారి నాయకులకు హితబోధ చేస్తూ రాబోవు రోజుల్లో నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెప్తారని చెప్పడం జరిగింది

## పేకాటుతున్న వారిపై కేసు నమోదు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 8.** కామారెడ్డి పట్టణం జయశంకర్ కాలనీ ఔట్ స్కర్ట్ నందు కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం అందగా, ఎస్ఐ శ్రీరామ్ మరియు సిబ్బంది వెల్లి రైడ్ చేసి పట్టుకోగా, ఆరుగురు వ్యక్తులను పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి నగదు 6200, రూపాయలు నాలుగు మోటార్ సైకిల్ నాలుగు సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకుని, ఆరుగురు వ్యక్తులైన బాదల్ సింగ్, విష్ణు సింగ్, మంజిత్ సింగ్, చందన్ సింగ్, అర్జున్ సింగ్, సమ్మయ్య అనే వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.



## సైబర్ నేరాలపై ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి
### కామారెడ్డి జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

**ఎల్లారెడ్డి మే 8 (ప్రజా జ్యోతి)**సోషల్ మీడియా ఎంత వేగంగా విస్తరిస్తున్నదో.. అంతే వేగంతో సైబర్ నేరాల ఉచ్చులో యువత పడిపోతున్నారని కామారెడ్డి జిల్లా పోలీస్ కళాబృందం పోలీసులు సూచించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాయన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ ఉన్నదని, దీనికి రెట్టింపుగా సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. ఏదో ఒక లింక్ పంపించి, ఆశ చూపడంతో వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురి కావద్దని పేర్కొన్నారు. అవగాహనతోనే సైబర్ నేరాలను నివారించే అవకాశం ఉన్నదన్నారు. వేసవిలో ఇల్లు వదిలి వెళ్ళిపోయినప్పుడు విలువైన వస్తువులు మీ వెంటనే తీసుకెళ్లాలని సూచించారు. విద్యార్థులు చెరువులకు ఈతలకు వెళ్లి ప్రాణాలు మీదికి తెచ్చుకో రాదని జరిగే దొంగతనాలు నివారించాలని అత్యవసర సమయంలో 100 నెంబర్ కి డాల్ చేయాలని కోరారు. మహిళల కోసం ఎల్లవేళల షీటీం అందుబాటులో ఉంటుందని, తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు తమ ద్విచక్ర వాహనాలను ఇవ్వద్దని అన్నారు. మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేశారు. కార్యక్రమం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లారెడ్డి మేనేజర్ మహేష్, కళాబృందం పోలీసులు, ఎల్లారెడ్డి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశంలో
# వ్యక్తి మిస్సింగ్



**రామారెడ్డి, ప్రజా జ్యోతి (మే 8)** రామారెడ్డి మండల కేంద్రం ఇస్సానపల్లి గ్రామానికి చెందిన ఎగ్గిని బక్క మల్లయ్య తండ్రి పెద్ద మల్లయ్య ( 48) కులము కుర్మా బ్రతుకుదేరువు కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి వస్తుండేవాడు. చివరిగా గత పది సంవత్సరాల క్రితం బక్క మల్లయ్య జూలై నెలలో మస్కట్ దేశానికి వీసా రాగా, ఆతని భార్య మరియు కొడుకు, కూతురు ముగ్గురు కలిసి కామారెడ్డి కి వెళ్లి అక్కడ ఎగ్గిని బక్క మల్లయ్యకు ముంబై బస్సు ఎక్కించినారు. అనంతరం మల్లయ్య తన భార్యకు ఫోన్ చేసి "నేను ముంబై నుండి మస్కట్ దేశం కి విమానం ఎక్కుతున్నాను" అని చెప్పి చివరిసారిగా మాట్లాడినాడు. అప్పటినుండి అతని గురించి ఎటువంటి సమాచారం లేదు మరి మొబైల్ కాల్ కూడా రాలేదు. అతను చామని చాయ రంగులో గుండ్రని మొఖం కలిగి ఉంటాడు సుమారు 5.5 ఫీట్ ఎత్తు ఉంటాడు. అతని గురించి తన కుటుంబ సభ్యులు వారి గ్రామానికి చెందిన మస్కట్ దేశంలో ఉంటున్న వారిని అడిగి తెలుసుకోనగ ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఫిర్యాదురాలు తన భర్త ఎప్పటికైనా వస్తాడని వేచి చూసి, తన భర్త రానందున పోలీస్ స్టేషన్ రామారెడ్డికి వచ్చి ఫిర్యాదు చేసినారు. అతని భార్య ఎగిరి మల్లవ్వ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి పిఎస్ఐ నవీన్ చంద్ర దర్యాప్తు చేస్తున్నార

## విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 8:** కామారెడ్డి పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన 26 మంది భారత టూరిస్టులకు అమరులకు నివాళులర్పిస్తూ కామారెడ్డి విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కాళికదేవి ఆలయం నుంచి పాన్ చౌరస్తా సుభాష్ రోడ్, రైల్వే కమాన్ నుంచి నిజాంసాగర్ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి సుదర్శన్ మాట్లాడుతూ పహల్గాం దాడి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. భారతదేశంలో ఉగ్రవాద మూకల ఆటలు సాగవన్నారు. అమాయక ప్రజల్ని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు భారత్ దీటైన జవాబిస్తుందని, అందులో భాగమే 100 మంది ఉగ్రవాదులను చంపివేయడం జరిగింది పేర్కొన్నారు. భారతదేశానికి శ్రీరాముడు లాంటి వ్యక్తి భారత దేశానికి రక్షణ కవచం లాగా భారతదేశ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నాడని, భారత దేశ ప్రజలు అన్ని కులాలకు అతీతంగా భారతదేశానికి మద్దతు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రెటరీ రాజు, కోశాధికారి నాగభూషణం, సహాయ కోశాధికారి రమేష్, సహాయ కార్యదర్శి వెంకట స్వామి, ముఖ్య సలహాదారులు బ్రహ్మం, గంగాధర్, మారుతి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దేశం, ధర్మం కోసం పాటుపడాలి
### కీర్తనకార్ అనుసూజ రెడ్డి




**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 8** ప్రతి ఒక్కరు దేశం ధర్మం కోసం పాటుపడాలి అని కీర్తనకార్ అనుసూజ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలములోని అల్లాపూర్ లో అఖండ హరినామ సప్తహ మొదటి రోజు కిర్తనలో పాల్గోన్నారు.మూఢనమ్మకాలను స్వార్థానీ వీడి నిత్యం భగవంతుడిని స్మరించాలని అన్నారు.భారతీయ సంస్కృతిని పాటించాలని శాస్త్రీయం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.దేశం, ధర్మం కోసం పాటుపడాలని అన్నారు. ఆధ్యాత్మిక గ్రంథాలను చదవాలని సూచించారు. విదేశీ సంస్కృతిని విడనాడాలని అన్నారు.ముందు తరాల నుంచి వచ్చిన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలన్నారు.భగవంతుని నామస్మరణ చేస్తూ సన్మార్గంలో నడవాలని అన్నారు.మనిషి పరిపూర్ణం కావాలంటే దైవచింతనలో ఉంటూ, సన్మార్గంలో నడవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ మన దర్మం పట్ల విజ్ఞత కలిగి ఉండాలని తెలిపారు. గురువు పట్ల వినియం కలిగి ఉండాలని, గురువును పూజిస్తే సాక్షాత్తు భగవంతుని పూజించినట్టు అని తెలిపారు. భగవంతుడు ఆర్భాటాలకు మోక్షం ఇవ్వడని, భక్తి, సమయంతో పూజిస్తే లభిస్తాడని తెలిపారు. మన ధర్మం చాలా పురాతనమైన సనాతనమైందని కావున ధర్మం గురించి తెలుసుకొని మానవ మనుగడ సాగించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఆడపిల్లలు సాంప్రదాయంగా ఉండాలని, బొట్టు గాజులు తప్పకుండా ధరించాలని సూచించారు.భగవంతునికి గురువుగారి సూచనలతో ధ్యానం, కీర్తన, అర్చనాల, ఆచరణ ద్వారా ఈశ్వర అనుగ్రహం పొందవచ్చు అని తెలిపారు. ఈ సమస్త మానవలోకానికి శ్రీరామచంద్రుడే స్ఫూర్తి, ఆదర్శమని తెలిపారు.



## పాక్ ఉగ్రవాద స్థావరాలపై
# భారత్ మెరుపు దాడులు హర్షణీయం
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా

**ఎల్లారెడ్డి మే 8 (ప్రజా జ్యోతి)** పాక్ ఉగ్రవాద స్థానాలపై భారత్ మెరుపు దాడులు చేయడం హర్షణియమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. గురువారం టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలోని గాంధీచౌక్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జాతీయ జెండాను చేతుల పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదడికి నిరసనగా బుధవారం తెల్లవారుజామున భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో పాటు పిఓకే లోని 9 ఉగ్రస్థావరాలపై భారత యువసేన దళాలు దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసి ఉగ్ర ముఖాలను తుద ముత్తించడానికి స్వాగతిస్తున్నమని అన్నారు. ఉగ్రవాదం నీ రూపంలో ఉన్న దానిని అంతం చేయాల్సిందేనని ఉగ్రవాద నిర్మూలనలో భారత ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ తరఫున 100 శాతం మద్దతు పలుకుతున్నామని అన్నారు. భారత రక్షణ దళాలు ఉగ్రవాద స్థావరలపై దాడి చేసి వాటిని అంతం చేయడని స్వాగతిస్తూ సంబరాలు చేసుకున్నారు. భారత సైనికులకు అనుకూలంగా జై జవాన్ జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఉగ్రవాదులను పూర్తిస్థాయిలో అంతం చేసేంతవరకు దీన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ జడ్పిటిసిలు గాయజోద్దీన్, సామెల్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.